194) నాట

ప॥ ఎంత కఠినమో హృదయమిది । చెంత ఱాతజేసిరి గాబోలు ॥

చ॥ అమర బురాణములందు నరకముల- । క్రమములు చదివియు గలంగవు ।
యమకింకర ఘోరాకృతులటు విని । భ్రమసి యించుకా భయపడ నేను ॥

చ॥ మనుజులదారుణ మహితకర్మముల- । అనుభవములు గని యలయును ।
వొనర మహోగ్ర యహోరాత్రంబులు । చనుచుండగా జడియను నేను ॥

చ॥ కలుషరౌద్రదుఃఖముల కించుకా । కలగను చీరికి గైకొనను ।
యెలమిని శ్రీవేంకటేశుడ నాపాల । గలిగి కాచితివి గానిల నేను ॥